# పుస్తక సమీక్ష

పుస్తకాలను మించిన ఉత్తమ స్నేహితులు లేరు

## ఎరుకల జీవితాల చిత్రణ





**ఎరుకలు..** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో నివాసం ఉండే ఆదివాసీ తెగ. తాము మహాభారతంలో ఏకలవ్యుడి వారసులుగా భావిస్తారు. బాగా వెనకబడిన భారతీయ సమాజాల్లో ఈ తెగ ఒకటి. పందుల పెంపకం, గాడిదలపై ఉప్పు అమ్మకం, ఎర్రమన్ను, ముగ్గు అమ్మకం, వెదురు బుట్టలు, చాపల తయారీ వీరి వృత్తులు. సోది చెప్పి సాంత్వన చేకూర్చడం ఎరుకలమ్మికి అబ్బిన నైపుణ్యం. ఒకరి సొత్తుకు ఆశపడకుండా కష్టపడి బతకడం వీరి జీవన విధానం. అలాంటి తెగ తరతరాలుగా అణచివేతకు, అవమానాలకు, అన్యాయాలకు గురైంది. వీరి జీవితాల చిత్రణతో పలమనేరు బాలాజీ 'ఏకలవ్య కాలనీ– ఎరుకల జీవనగాథలు' కథా సంకలనం తీసుకువచ్చారు. ఎరుకల జీవిత చిత్రణతో వచ్చిన తొలి కథా సంకలనం ఇదే కావడం విశేషం. ఊరికీ, అడవికీ మధ్యలో తమ ఉనికి కోసం, నిలువ నీడ కోసం, భూమి కోసం, మెరుగైన సామాజిక జీవితం కోసం ఎరుకలు సాగిస్తున్న సంఘర్షణకు అక్షరరూపం ఈ సంకలనం. బ్రిటిష్ పాలన కాలంలో దొంగలుగా ముద్రపడిన ఎరుకలు ఆ తర్వాత కాలంలోనూ ఎదుర్కొన్న అవస్థలను 'మా తప్పేంది సామి'లో రచయిత కండ్లకు కట్టారు. మునిదేవర, ఎర్రమన్ను– ముగ్గుపిండి, వెదుర్లు కథలు ఎరుకల సాంస్కృతిక, సామాజిక జీవితాన్ని చిత్రిస్తూ వాళ్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేస్తాయి. 'ఏనుగుల రాజ్యంలో' కథ అడవి అంచున వ్యవసాయం చేసే ఎరుకల పొలాలు ఏనుగుల బారినపడితే వారి పరిస్థితి ఎలా ఉంటుందో వివరిస్తుంది. 'ఏకలవ్య కాలనీ' కథ ఎరుకల జీవితాల్లో రావాల్సిన మార్పుల గురించి చర్చిస్తుంది. 'ధర్నా', 'చప్పుడు' కథలు వారిలో చైతన్యానికి బాటలువేస్తాయి. ఇలా 'ఏకలవ్య కాలనీ..'లో ఎరుకల తెగ సమస్త జీవితాన్ని బాలాజీ చిత్రించారు. ఆధునిక యుగంలోనూ ఆ తెగ అనుభవిస్తున్న బాధలు, అట్టడుగున ఉన్నప్పటికీ ఆటంకాలు దాటుకుని ఎవరో ఒకరు సాధిస్తున్న విజయాలు పాఠకులను ఆలోచింపజేస్తాయి.

**ఏకలవ్య కాలనీ- ఎరుకల జీవనగాథలు**

**రచన:** పలమనేరు బాలాజీ
**పేజీలు:** 165; **ధర:** రూ. 220
**ప్రచురణ:** పర్‌స్పెక్టివ్స్
**ప్రతులకు:** నవోదయ బుక్ హౌస్
**ఫోన్:** 040– 24652387

### బుక్ షెల్ఫ్




**గౌతమీ నది తీరాన...**

**రచన:** రత్నాకర్ పెనుమాక
**పేజీలు:** 190; **ధర:** రూ. 185
**ప్రతులకు:** ప్రముఖ పుస్తక కేంద్రాలు
**ఫోన్:** 90638 54331




**చంద్రునికో నూలుపోగు**

**రచన:** సలీం
**పేజీలు:** 66; **ధర:** రూ. 75
**ప్రచురణ:** తెలంగాణ పబ్లికేషన్స్
**ప్రతులకు:** నవోదయ బుక్ హౌస్, ప్రముఖ పుస్తక కేంద్రాలు
ఫోన్: ఫోన్:
040– 24652387

## ఘనం.. పీవీ వనం



### వావిలి చెట్టు

చేల గట్ల పక్కన, పండ్ల తోటల కంచెలాగా విరివిగా పెరిగే చెట్టు వావిలి. నీటి ప్రవాహాలున్న గట్ల మీద అతి సులభంగా పెరుగుతుంది. గుబురుగా, పది అడుగుల ఎత్తు వరకు పెరుగుతుంది. దీని ఆకులు మామిడి ఆకుల ఆకారంలో ఉంటాయి. కానీ, మామిడి కంటే కొంత మృదువుగా ఉంటాయి. మంచి సువాసన కలిగి ఉంటాయి. ముందువైపు ఆకుపచ్చ రంగులోను, వెనుకవైపు తెల్లగానూ ఉంటాయి. పూలు గుత్తులు గుత్తులుగా తెల్లగా పూస్తాయి. నల్ల వావి లాకు కూడా ఉంటుందట.

వావిలి ఆయుర్వేద వనమూలిక. దీన్ని సంస్కృతంలో నిర్గుండి అంటారు. గజ్జి, తామర, సయాటికాతో బాధపడే రోగులకు, ముక్కు నుంచి రక్తం కారేవారికి, కీళ్ల వాతంతో బాధపడేవారికి, పార్కిన్సన్ వ్యాధిగ్రస్తులకు వావిలాకు ఆయుర్వేదంలో దివ్యమైన ఔషధం అంటారు. జలుబు, దగ్గు, జ్వరం వచ్చిన వాళ్లు వావిలాకు మరిగించిన నీటి ఆవిరి పడితే ఉపశమనం కలుగుతుంది. నిలువ చేసుకున్న ధాన్యానికి పురుగు పట్టకుండా ఉండేందుకు రైతులు ధాన్యంలో వావిలాకును కలిపి నిల్వ ఉంచుతారు.

ఇది వాపులను తగ్గిస్తుంది. నొప్పులను తగ్గిస్తుంది. వాతం వల్ల కలిగే నొప్పిని కూడా తగ్గిస్తుంది. పచ్చి బాలింతకు వావిలాకుతో స్నానం చేయిస్తారు. వావిలాకుని మరిగించిన నీళ్లను చన్నీటిలో కలిపి నవజాత శిశువుకు మొదటి స్నానం చేయిస్తారు. ఆ తర్వాత అదే నీళ్లతో ఆ బిడ్డను కన్న బాలింతనూ స్నానం చేయిస్తారు. వావిలాకు వేసిన నీళ్ల స్నానం ఒళ్లు నొప్పులు, అలసటను పోగొట్టి హాయి నిద్రనిస్తుంది.

■ **ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, పీవీ కూతురు**

**అది ఎవరు?**

(...13వ పేజీ తరువాయి)

### సమాధానం:

నిజానికి కోమలి కేవలం దొంగతనం చేసిందని రుద్ర తొలుత భావించాడు. అయితే, ఎప్పుడైతే చింటూ క్రిష్ కోసం రావడంతో.. పొద్దునే షోలాపూర్‌కు ప్లేన్‌లో అతను వెళ్లినట్టు కోమలి చెప్పిందో రుద్రకు అనుమానం మొదలైంది. ఎందుకంటే, షోలాపూర్‌లో అసలు ఎయిర్‌పోర్టే లేదు. పైగా వీడియో కాల్‌లో మాట్లాడిన వ్యక్తి (కోమలి రెడీ చేసిన నకిలీ క్రిష్) షోలాపూర్ ఎయిర్‌పోర్ట్ బయట కేఫ్‌లో ఉన్నట్టు చెప్పడంతో రుద్ర అనుమానం మరింతగా బలపడింది. అప్పటికే, చుట్టుపక్కల వారిని కోమలి–క్రిష్ రిలేషన్‌షిప్ గురించి అడిగి తెలుసుకొన్న రుద్ర ఈ హత్యను కోమలినే చేసినట్టు నిర్ధారించుకొన్నాడు. కాగా, బ్యాగులో క్రిష్ శవాన్ని తీసుకొచ్చిన కోమలి.. 'సూక్ష్మదర్శిని' మూవీలో చేసినట్టు క్రిష్ శవాన్ని కనబడకుండా యాసిడ్స్ సాయంతో మాయం చేసినట్టు తర్వాత ఒప్పుకొన్నది.